GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 05 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఎమ్మెల్యే శంకర్ పై అంజయ్య ఆగ్రహం..!

- ఎమ్మెల్యేగా గుంట భూమి కూడా నేను సంపాదించలేదు
- నీ ఆస్తులు నా ఆస్తులు ఏంటో.. తేల్చుకుందాం రా..
- సుద్దపూస, సత్య హరిచంద్రులు ఎవరో ప్రజలే నిర్ణయిస్తారు
- నా ఆస్థుల మీద విచారణకు నేను సిద్ధం.. నీ ఆస్తుల మీద విచారణకు నువ్వు సిద్ధమా?
- నీకు నచ్చిన ప్రభుత్వ రంగ సంస్థలతో విచారణ చేయిద్దాం
- నేను ఎమ్మెల్యే అవ్వకుముందే నా పెద్ద కుమారుడికి హైదరాబాద్ లో రెండు ఇండ్లు..
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ సంచలన వ్యాఖ్యలు

# శోభాయాత్రకు ఏర్పాట్లు.. 30 వేల మందితో బందోబస్తు

- మార్గాన్ని పరిశీలించిన కమిషనర్లు, కలెక్టర్
- 30 వేల మందితో బందోబస్తు: ఆనంద్
- అమిత్ షా హాజరు: డాక్టర్ రావినూతల

**హైదరాబాద్:** మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. ఉత్సవ సమితి ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు.





# పంచాయతీ పోరుకు సై

- ✦ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు
- ✦గ్రామం యూనిట్‌గా వార్డుల వారీగా ఓటర్ల జాబితా
- ✦90 శాతం ఏర్పాట్లు పూర్తి  బ్యాలెట్ బాక్సులు సిద్ధం
- ✦పోలింగ్ సిబ్బంది నియామకం

2లో

- ✦బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారుతో ఉత్సాహం

**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో జిల్లా యంత్రాంగాలు ఏ ర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల ఆమోదం కూడా పొందడంతో ఏ క్షణాన్నయినా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఈ లోగా ఏర్పాట్లు పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల గు ర్తింపు, రూట్ మ్యాపులు సిద్ధం చేయ డం, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ ఇవ్వడం తదితర ఏర్పాట్లు 90శాతం వ రకు పూర్తయ్యాయి. ఇక మిగిలింది తుది ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల ఖరా రు. ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవలే విడుదలైంది. ఆ మేరకు జాబితాలు సిద్ధం అయ్యా యి. ఓటర్ల తుది జాబితాను మంగళవారం ప్రచురిస్తారు. దీనితో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం ఓటర్లు ఎంతమంది అనేది తేటతెల్లం కానున్నది.



**పంచాయతీల స్వరూపం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,708 గ్రామ పంచాయతీలు, 15,006 వార్డులు, 15,006 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 317 పంచాయతీలు, 2,754 వార్డులు, 2,754 పోలింగ్ కేంద్రాలు, హనుమకొండ జిల్లాలో 210 పంచాయతీలు, 1,986 వార్డులు, 1,986 పోలింగ్ కేంద్రాలు, జనగామ జిల్లాలో 280 పంచాయతీలు, 2,534 వార్డులు, 2,534 పోలింగ్ కేంద్రాలు, మహబూబాబాద్ జిల్లాలో 482 పంచాయతీలు, 4,110 వార్డులు, 4,110 పోలింగ్ కేంద్రాలు, ములుగు జిల్లాలో 171 పంచాయతీలు, 1,520 వార్డులు, 1,535 పోలింగ్ కేంద్రాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 248 పంచాయతీలు, 2,101 వార్డులు, 2,102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

# ఎమ్మెల్యే శంకర్ పై అంజయ్య ఆగ్రహం..!

**షాద్ నగర్ :** షాద్ నగర్ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేశాను.. నేను వ్యక్తిగత విమర్శలు ఎవరిపై చేయలేదు.. కేవలం రాజకీయాలు పార్టీలపరంగానే స్పందించా.. కానీ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాత్రం నన్ను వ్యక్తిగతంగా విమర్శిస్తూ అనేక ఆరోపణలు చేస్తున్నారని ఇది ఎంత మాత్రం సమంజసం కాదని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పార్టీ అధ్యక్షులు నటరాజ్, శ్రీధర్ రెడ్డి, మెంద ృష్ణ, మురళీధర్ రెడ్డి, పద్మా రెడ్డి, లక్ష్మణ్ నాయక్, హఫీజ్, నాయకులు రాజరమేశ్వర్ రెడ్డి, గోవిందు అశోక్, రెడ్డి నర్సింలు, ప్రేమ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఎవరైనా తప్పులు చేసేవారు తన తప్పులు కప్పిపుచ్చుకుంటారని ఇతరులపై నిందలు వేస్తుంటారని మాట్లాడారు. పేదోలైన పెద్దోలైన ఎలా సంపాదించారో ప్రజలకు కూడా తెలియాల్సిన అవసరం ఉంటుందన్నారు. తను ఎన్నికల్లో నిలబడిన సందర్భంలో కూడా పార్టీల గురించి మాట్లాడే అనే తప్పు ఇతరుల గురించి విమర్శించలేదని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాత్రం తనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీర్లపల్లి శంకర్ సర్పంచ్ గా ఎన్నిక కాకముందు ఎన్ని ఆస్తులు ఉన్నాయి ఎమ్మెల్యే అయ్యాక ఇప్పుడు ఎన్ని అసలు సంపాదించారు ప్రజల ముందు తేల్చుకుందామని సవాల్ విసిరారు. నాకు బంగ్లా కార్లు ఎక్కడివి అని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన గురించి గ్రహించాలని తాను ఎమ్మెల్యే కాకముందే తనకు నడి గ్రామంలో బంగ్లా ఉందని కార్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మీకు ఇల్లు బంగ్లాలు ఎక్కడివో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తనకున్న కార్లు బంగ్లాల గురించి అదే విధంగా ఎప్పిఐజ అకౌంట్ గురించి మొత్తం వివరాలు అందజేస్తానని సవాల్ విసిరారు. తనకు ఉన్న డిజైర్ అదేవిధంగా క్వాలిస్ వాహనాలతో పాటు సైకిళ్లు బైకుల గురించి కూడా ప్రస్తావించారు. తనకు ఇంత భూమి ఎక్కడిదని ప్రశ్నిస్తున్నారని తన తండ్రి 100 ఎకరాల ఆసామీ అని స్పష్టం చేశారు. వ్యవసాయమే నా వృత్తి అని తను ఎలాంటి పంచాయతీలు చేయలేదని తప్పాలు తెంపలేదని స్పష్టం చేశారు. తన జీవితంలో ఎవరి దగ్గర నుండి ఏ ఒక్క రూపాయి లంచంగా తీసుకోలేదని పేర్కొన్నారు. తన జీవితంలో మొట్టమొదట పటేల్ పట్వారిగా పని చేశానని ఆ తర్వాత ఎంపీపీగా జెడ్పిటిసి గా ఆ తర్వాత ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేశానని తెలిపారు. తన పేరిట 13 ఎకరాల పైచిలుక భూమి ఉన్నట్టు పేర్కొన్నారు. తను ఎందరికు ఉపాధి కల్పించాలని అవసరమైతే వారిని అడిగి తెలుసుకోవాలని సవాల్ విసిరారు. తన వద్ద పనిచేసిన వ్యక్తిగత




సహాయకులు గన్మెన్లు ఎమ్మెల్యే శంకర్ వద్ద కూడా పనిచేస్తున్నారని వారిని అడిగితే ఎవరి చరిత్ర ఏమిటో తెలుస్తుందని తెలిపారు.

**నా కుమ్మారుల గురించి మాట్లాడేతావు..**

నా కుమారుల గురించి ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కొన్ని విషయాలు మాట్లాడతారని.. అందరూ రియల్ ఎస్టేట్ చేసినట్టు వాళ్ళు చేసినారు. వాళ్ళు ఏమైన తప్పు చేస్తే కోర్టుకు వెళ్ళండి. వాళ్ళని నేను రియల్ ఎస్టేట్ చేయమని చెప్పలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, వారికి నేను సహకరించలేదు. మా పెద్ద కుమ్మరుడు రవి హైదరాబాద్ లో వ్యాపారం చేసి 20 సం౹౹ల క్రితమే భూములు కొన్నాడు. అక్కడ రెండు ఇండ్లు కొన్నాడు. ఇప్పుడు నేను ప్రెస్ మీట్ పెట్టిన స్థలం నేను ఎమ్మెల్యే అవ్వక మునుపే ఆయన కొన్నాను. నేను జెడ్పిటిసిగా ఉన్నప్పుడు భూములు అమ్మొద్దు అని చెప్పేది. కానీ ఒక రోజు నేను బావి దగ్గర ఉండగా నా దగ్గరకు వచ్చిన్నారు. ఎందుకొచ్చారని అడగగా రవి పటేల్ దగ్గర భూమి అమ్మేది ఉందని చెప్పగా వారిని తిట్టి మీరు భూమి అమ్ముకండి, అందులో కట్టెలు పెరిగితే జెపి దర్గాకు వెళ్ళి కట్టెలు అమ్ముకొని బ్రతుకుతారు అని తిట్టి పంపించాను. వాళ్ళని అడిగి తెలుసుకోండి. నా ఇద్దరు కుమారులు అధికార దుర్వినియోగం చేస్తే వాటిని సాక్ష్యాలతో నిరూపించండి అని సవాల్ విసిరారు. తప్పు చేసిన వారు సత్య హరిచంద్రులు సుద్దపూసలు అనే చెబుతారని తను ఏ విచారణకైనా సిద్ధమేనని ఏసీబీ, అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అయినా విచారణకు తను సిద్ధమని ఛాలెంజ్ చేశారు. ఇది ఆలస్యం అవుతుందని భావిస్తే రసీదు తప్పితే మసీదు అని భవాని మాత దేవాలయం అయిన లేదా రామేశ్వరం దేవాలయమైన లేక ఇతర ఏ దేవాలయమైన తాను ప్రమాణానికి సిద్ధమని పిలుపునిచ్చారు.

# రిటైర్డు ఉద్యోగికి రూ.73 లక్షలు టోకరా

రిలయన్స్ క్యాపిటల్ లిమిటెడ్ పీఎంఎ పేరుతో ఓ రైటర్డు ప్రభుత్వ ఉద్యోగికి వల వేసిన సైబర్‌చీటర్స్ ట్రేడింగ్‌లో అధిక లాభాలిప్పిస్తామంటూ నమ్మించి రూ. 73.61 లక్షలు టోకరా వేశారు. వనస్థలిపురం ప్రాంతంలో నివాసముండే బాధితుడు ఫేస్‌బుక్ చూస్తుండగా ట్రేడింగ్‌కు సంబంధించిన లింక్ కన్పించింది. దానిని క్లిక్ చేయడంతోనే వాట్సాప్ గ్రూప్‌నకు నంబర్ యాడ్ అయ్యింది. ఆ గ్రూప్‌లో స్టాక్స్‌కు సంబంధించిన సమాచారం, పెట్టుబడులు పెడితే లాభాలకు సంబంధించిన అంశాలపై మెలుకువలు చెబుతున్నారు. ఆ గ్రూప్‌లో జరుగుతున్న చర్చను చూసి నిజమని నమ్మాడు. రిలయన్స్ క్యాపిటల్ లిమిటెడ్ పీఎంఏ పేరుతో అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేయించి అందులో ట్రేడింగ్ ఖాతాను తెరిపించారు. ఆ తరువాత వాట్సాప్‌లో ఆర్‌సీఎల్ స్టాక్ విజన్ పేరుతో మరో గ్రూప్‌ను తయారు చేసి అడ్వయిజర్లు ఫోన్లు మాట్లాడుతూ స్టాక్స్‌లో పెట్టుబడికి సూచనలు చేశారు. మొదట రూ. 2 లక్షలతో ప్రారంభించిన పెట్టుబడికి కొంత లాభం చూపించారు. ఆ తరువాత దఫ దఫాలుగా పెట్టుబడి పెడుతూ వెళ్లాడు. ఐపీఓలకు పెట్టుబడి లేకుంటే లోన్ ఇప్పించి ఎక్కువ మొత్తంలో స్టాక్స్ మీకు కేటాయిస్తామంటూ నమ్మించారు. ఇలా పెట్టుబడి పెడుతూ వెళ్తుండడంతో స్క్రీన్‌పై రూ. 2.17 కోట్లు కన్పించాయి. వాటిని విత్ డ్రా చేసుకోవాలంటే 15 శాతం బ్రోకరేజ్ ఫీజు చెల్లించాలంటూ షరతులు విధించారు. అందులో మినహాయించుకొని తమ డబ్బు తమకు ఇవ్వాలంటే అది కుదరదని తప్పని సరిగా ఆ డబ్బు చెల్లించాలంటూ సూచించారు. అప్పటికే రూ. 73.16 లక్షలు పెట్టుబడి పెట్టిన బాధితుడిని మరింత పెట్టుబడి పెట్టాలని, తమ ఖాతాలో ఉన్న డబ్బును విత్ డ్రా చేసుకోవాలంటే కమిషన్ చెల్లించాలంటూ షరతులు విధిస్తుండడంతో ఇదంతా మోసమని గుర్తించిన బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# పంచాయతీ పోరుకు సై

పంచాయతీ ఎన్నికల కోసం కొత్త ఓటర్ల జాబితా రూపుదిద్దుకుంటోంది. కార్యదర్శులు పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలను పోర్టల్‌లో నమోదు ప్రక్రియ ఆగస్టు 10వ తేదీతో ముగిసింది. ఎన్నికల సంఘం ఆదేశానుసారం గ్రామం యూనిట్‌గా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను మళ్లీ తయారు చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు పంచాయతీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితా రూపొందించి ఎంపీడీవోల లాగిన్ ద్వారా టీపోల్ పోర్టల్‌లో నమోదు చేశారు. అయితే పంచాయతీలు వార్డుల సంఖ్య పెరగడం లేదా కొన్ని చోట్ల తగ్గడం జరిగిన నేపథ్యంలో మళ్లీ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సి వచ్చింది. ఈ మేరకు తాజాగా ఓటర్ల సవరణను చేపట్టారు. ఎన్నికల సంఘం ఇటీవలే సవరణకు షెడ్యూల్ జారీ చేసింది. దీని ప్రకారం మండల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆగస్టు 28న గ్రామ పంచాయతీల వారీగా ఫొటో ఎలక్టోరల్ ముసాయిదా జాబితాను తయారు చేశారు. 29వ తేదీన ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను తెలుసుకునేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారులు జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. 30వ తేదీన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల స్థాయిలో ఎంపీడీవోలు నిర్వహించారు. ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వార్డులవారీగా తయారు చేసిన ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించారు. 31న వచ్చిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి పరిష్కరించారు. ఈనెల 2వ తేదీన ఓటర్ల తుది జాబితాను ప్రచురిస్తారు. గతంలో అనుబంధ గ్రామాలుగా ఉన్న పంచాయతీలు నేడు ప్రత్యేక పంచాయతీలుగా ఆవిర్భవించాయి. అందుకే పంచాయతీ కార్యదర్శులు ముందుగా పంచాయతీల వారీగా ఓటర్లను పోర్టల్‌లో నమోదు చేశారు. ఆ తర్వాత రెండో దశలో పంచాయతీలకు వచ్చిన ఓటర్లతో వార్డుల వారీగా విభజించారు.. ఈ ప్రక్రియలో ఒక కుటుంబ సభ్యుల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. కొత్త జాబితాలో మృతుల పేర్లను తొలగించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్నవారి పేర్లను చేర్చారు. ప్రస్తుత ప్రక్రియ కారణంగా ఓటర్ల వరుస సంఖ్యలో కొన్ని మార్పులు చేసుకునే అవకాశం ఉంది. కొత్తగా నమోదైన ఓటర్లను ఎక్కడ చేర్చాలనే దానిపై తుది నిర్ణయం తీసుకున్నారు. సాధ్యమైనంత వరకు వారు నివసిస్తున్న వార్డులో ఓటు ఉండేలా చూశారు. ఆ వార్డుకు ఓటర్ల సంఖ్య పరిమితి మించితే ఇతర ప్రాంతానికి మార్చారు. ఒక్కో వార్డుకు 300 మందిలోపు ఓటర్లు ఉండేలా విభజన ప్రక్రియను చేపట్టారు. ఆ మేరకు ఓటర్ల జాబితాల్లో వారి పేర్లను స్థానికతను బట్టి చేర్చారు. తుది ఓటర్ల జాబితా నాటికి ఎంత మంది పెరిగేది ఈనెల 2న ప్రచురించే తుది ఓటర్ల జాబితాను బట్టి తెలుస్తుంది. గతంలో కన్నా ఈ సారి ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో పంచాయతీల సంఖ్య, వార్డు స్థానాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. దీనితో పోలింగ్ కేంద్రాల సంఖ్యలో కూడా హెచ్చు తగ్గులు ఉండనున్నాయి. ములుగు జిల్లాలో ఇది వరకు 174 పంచాయతీలు ఉండేవి.

# శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**కోదాడ సెప్టెంబరు 04 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ లో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో సాంకృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బిల్డర్ కొండా రాంబాబు పాల్గొని స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు, అనంతరం శివాజీ యూత్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొంద రాంబాబును శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు ప్రతి సంవత్సరం గణేష్ మండపం వద్ద సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులను పలువురును అభినందించారు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నవారు మండవ ప్రసన్నకుమార్ హనుమాన్ యూత్ సభ్యులు వెన్నా



సీతారామ్ కాసాని నాగేశ్వర్ రావు కట్టె కోల గోవింద్ గుండు అంజి వేణు వీరేంద్ర వర్మ గురవయ్య సతీష్ మరియు శివాజీ యూత్ సభ్యులు సుదర్శన్ సందీప్ శ్రీరామ్ నికిల్ సుధాకర్ శ్రీధర్ హేమంత్ జశ్వంత్ కిరణ్ తది తరులు పాల్గొన్నారు

# నానో స్ప్రే యూరియా పై రైతులకు అవగాహన సదస్సు

- ప్రతి రైతు నానో స్ప్రే యూరియా వాడాలి
- సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి

**కోదాడ సెప్టెంబర్ 04: క్రైమ్ మిర్రర్:** కోదాడ: యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో స్ప్రే యూరియా వాడాలని స్ప్రే యూరియా వలన దిగుబడి ఎక్కువగా ఉంటదని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి అన్నారు. గురువారం రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని తమ్మరలో నానో స్ప్రే యూరియా పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి పాల్గొని మాట్లాడుతూ నానో యూరియా వాడడం వలన వాతావరణ, నీటి, నేల కాలుష్యం తగ్గుతుందని ఈ స్ప్రే ఆకుల మీద పడటం వలన వెంటనే దాని రిజల్ట్ తో పాటు పొలం వేపుగా ఎదిగిద్దని అన్నారు. యూరియా వేయడం వలన నేల కాలుష్యము అవుతుందని అలాగే యూరియా మొక్కకు మొక్కకు మధ్యలో పడటం వలన అది ఉపయోగం లేకుండా పోతుందని అన్నారు. ఈ స్ప్రే అన్ని వ్యవసాయ సహకార సంఘాలలో లభిస్తున్నాయని రైతులు ఈ




స్ప్రేను వాడి వాతావరణ, నీటి, నేల కాలుష్యాన్ని నివారించడంలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం మగినం రాజు పొలంలో టెస్ట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రజని, పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి, ఏఈఓ నరేష్, మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల శ్రీధర్, స్వామినేని వెంకటేశ్వర్లు, కనగాల కొండయ్య, మందరపు నాగేశ్వరరావు, కనగాల పుల్లయ్య, మాతంగి ప్రసాద్, బొల్లు రామకృష్ణ, గోపాల్, లోకేష్, సతీష్, నగేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**అమనగల్లు క్రైమ్ మిర్రర్:** ఆమనగల్లు పట్టణములోని శ్రీలక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన కాంగ్రెస్పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని అన్నారు.కార్యకర్తల కృషి వల్లే కల్వకుర్తి నియోజకవర్గంలో 10 ఏళ్ళ తర్వాత కాంగ్రెస్ జెండా ఎగిరిందని గుర్తుచేశారు.గత ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన ఇబ్బందులకు గురిచేసినా మొక్కవోని ధైర్యం, ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు.సీఎం రేవంత్రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకుసన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.త్వరలో గ్రామాల్లో కమిటీలు వెయ్యాలి అని అన్నారు.కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గసభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు యాట నర్సింహ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జగన్,మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ అనిత విజయ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డిమార్కెట్ డైరక్టర్లు వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ దనంజయ్య మాజీ వైస్ ఎంపీపీ ఆనంతరెడ్డి,యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షులు వస్పులశ్రీకాంత్ మాజీ ఎంపీటీసీ నిట్టనారాయణ,పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య,%అఔబఎ% అధ్యక్షులు ప్రసాద్,మాజీ మండల అధ్యక్షులు మంగ్లీ రాములు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,%చీఖ×% కార్యదర్శి పరీద్,వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్,పట్టణ ముఖ్య నాయకులు ఆదివాసీ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్,సత్యం,వెంకట్ రెడ్డి,ఖాదర్,శ్రీధర్,కాలే మల్లయ్య అలీం దుద్దు కృష్ణ విజయ్ రాథోడ్,కొప్పు సుదర్శన్, ద్యాసాని బాల్ రెడ్డి, రమణరెడ్డి మల్లేష్ నాయక్,శ్రీను నాయక్, కొప్పుసాయిలు, కొప్పు శ్రీశైలం,కొప్పుయాదయ్య,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.




# సూరారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'ముందస్తు గురుపూజోత్సవ' కార్యక్రమం

- ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య ఆధ్వర్యంలో

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:**పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో గురువుల అంకితభావం, కృషి వలన పాఠశాలల రూపురేఖలు మారి, అవి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఎదుగుతున్నా తరుణంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువులను సత్కరించి , వారి గొప్పదనాన్ని కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య ఆధ్వర్యంలో ముందస్తు గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గురువులను సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రయ్య మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతో చదువును నేర్పించేవారని అన్ని విషయాల్లో ప్రాముఖ్యతనిస్తూ విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సిలబస్ ను అందచేసే విద్యలో ముందంజ వేసే విధంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజ్, ప్రకాష్ రమ్యశ్రీ, త్రివేణి లు పాల్గొన్నారు.

# రోడ్డు పై టెంట్... పాదాచారులు నడిచేది ఎలా

**కోదాడ,సెప్టెంబర్04: క్రైమ్ మిర్రర్:** రోడ్డు పై వ్యాపారులు ఏకంగా టెంట్లు వేసి అందులో బండ్లు పెట్టి వ్యాపారం చేస్తున్నారు.కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న యమహా షోరూం ఎదురుగా టెంట్ వేసి అందులో బండ్లు పెట్టి వ్యాపారం చేయడంతో ట్రాఫిక్ తో పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు. అసలే అదే ఏరియాలో టీ స్టాల్, టిఫిన్ సెంటర్,బ్యాంకు వచ్చే వారితో ద్విచక్ర వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది అవుతుంటే యమహా షోరూమ్ వారు ఏకంగా రోడ్డుపైనే టెంటు వేసి వ్యాపారం చేయడంతో నడిచే పాదాచారు లకు, పార్కింగ్ కు చాలా ఇబ్బంది అవుతుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు.ట్రాఫిక్ పోలీసులు అదే రహదారి గుండా వాహనంలో వెళుతున్నారు గాని, వాహనదారులకు చలాన్లు వేసే దాని మీద ఉన్న శ్రద్ధ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై లేదని ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ఇలాంటి వారిపై చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు.



# ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్షా సమావేశం

- దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు ప్రతిపాదనలు సమర్పించాలి
- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలి



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు, వరదల ప్రభావం వల్ల నష్టపరిహార పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం

- జెపినగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అంబయ్య

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిత్యం యోగ చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చుని విద్యార్థులు చదువుతోపాటు యోగా ను నిత్యజీవితంలో భాగం చేయాలని జయప్రకాష్ నగర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అంబయ్య, ఫిజికల్ డైరెక్టర్ షంషీర్ అలీ పేర్కొన్నారు. జెపి నగర్ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గత నెల 28న జిల్లా కేంద్రంలో జరిగిన యోగ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఈనెల 5, 6 తేదీల్లో నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని గురువారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ షంషీర్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఇంటర్ చదువుతున్న విద్యార్థి అఖిల్, 10వ తరగతి విద్యార్థులు బాలు, సాగర్, శివతేజ, 9వ తరగతి విద్యార్థులు సాయికిరణ్ సునీల్, 8వ తరగతి విద్యార్థులు చరణ్, సృజన్, శివ, 7వ తరగతి విద్యార్థులు శివాజీ, చందర్ లను ఉప ప్రధానాచార్యులు బాలీశ్వరయ్య, జెవిపి ఇంద్రారెడ్డి, పిఈటి చంద్రిక తదితరులు అభినందించారు.



# పార్టీ బలోపేతానికి సైనికుల వలే పనిచేయాలి..

- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితఇంద్రారెడ్డి..
- బీజేపీ నుండి బీఆర్ఎస్ లో చేరిన మూలమాడ గ్రామస్తులు.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల ఇంద్రారెడ్డి అన్నారు.గురువారం బీఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మూలమాడ గ్రామం మాజీ సర్పంచ్ సుభాన్ రెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కమల్ రెడ్డి,దయాకర్ రెడ్డి,సత్తయ్య, స్వామి,పాపి రెడ్డి, అనంతయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, అమృత్ రెడ్డి, సుధాకర్ బీజేపీ పార్టీ విడి బీఆర్ఎస్ పార్టీలో పార్టీలో చేరారు.వారికీ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం సీఎం కెసిఆర్ అలుపెరగని పోరాటం చేసిందని గుర్తు చేశారు.ప్రజలకు చేతకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజలు తొందరలోనే తగిన బుద్ధిచెబుతారన్నారు.కాంగ్రెస్,బీజేపీ పార్టీ మీద ప్రజలకు నమ్మకం పోయిందని స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సరికి ఇంకా



భారీ ఎత్తున వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్‌లో పార్టీలోకి చేరుతారని తెలిపారు.పార్టీని నమ్ముకున్న వారికి పార్టీ ఎప్పుడు అన్యాయం చేయదని పేర్కొన్నారు.నవాబ్ పేట్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగేందర్ గౌడ్,పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత్ కుమార్,పురుషోత్తం,పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు అఫ్సర్ ఖాన్,ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి,ఎస్సి సెల్ ప్రెసిడెంట్ రాజు,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఫిర్దోస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# రీచింగ్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీను ప్రారంభించిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం టౌన్ లోని 20 వ డివిజన్లో నూతనంగా నిర్మించబడిన రీచ్ ఇన్ మీడియా డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీను డాక్టర్ తుమ్మల యుగందర్ ఘనంగా ప్రారంభించారు.రీచ్ ఇన్ మీడియా వ్యవస్థాపకులు బంటు చరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియాపై ప్రభావితం చెందుతున్న ఈ రోజుల్లో చిన్న తరహా పరిశ్రమల నుండి పెద్దపెద్ద కంపెనీల వరకు వారి యొక్క వ్యాపారాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తూ వారి వ్యాపారాలను మరింత ముందుకు తీసుకెళ్తూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని అనుసరించి అతి సులభంగా వ్యాపారాన్ని లాభం దిశగా తీసుకెళ్లమని తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాళం సతీష్ మహమ్మద్ ఆశ్రిఫ్ తుపాకుల శీను బెల్లంకొండ వాసు క్రాంతి కుమార్ ఎల్నాటి కోటి కమతం రామకృష్ణ నరాల నరేష్ మోహన్ నాయుడు పత్తికొండ శ్రీను చల్లా ప్రతిభారెడ్డి వంకాయల వేణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీలో చేరిన ఉద్యమ నేత కొరివి ధనలక్ష్మి

- ఖమ్మం జిల్లాలో రోజురోజుకు విస్తరిస్తున్న టీజేఎస్ పార్టీ



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** టిఆర్ఎస్ ఖమ్మం జిల్లా మహిళా సెల్ మాజీ అధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి ఆ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ జన సమితి వ్యవస్థాప అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సార్ సమక్షంలో ఖమ్మం జిల్లా తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ జన సమితి పార్టీలో చేరారు.ఆమెను ప్రొఫెసర్ కోదండరాం సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు.ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాలు పర్యటించి జిల్లాలో పలువురు మహిళలను పార్టీలో చేర్పించి పార్టీ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ పదాధికారులు అందరూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు పి వినయ్ కుమార్ రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కనీసం సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు

- పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి శ్రీశ్రీ నగర్లో రూ.20 లక్షలు, ఇందిరానగర్ లోని రూ.55 లక్షల రూపాయల వాటర్ పైప్ లైన్ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ కేటీఆర్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ నగర్, ఇందిరానగర్ లోని ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నామని.. ఒకప్పుడు ఈ ప్రాంతం విద్యుత్ ,రోడ్లు, మంచినీటి సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని కానీ నేడు 90 శాతం మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బందులేకుండా చేసామని... భవిష్యత్తులో కూడా వీరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. త్వరలోనే ఈ మంచినీటి పైప్లైన్ పనులు కూడా పూర్తిచేసి వీరికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్స్ వర్క్స అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





## విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న

**మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ తిరుమల స్వామి కాలనీ లో యువత ఐకాన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ వాళ్లు నిర్వహించిన కార్యక్రమంలో విగ్ర దాత చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కాట%శీ% వెంకటేశం పూజలో పాల్గొని దేవుని ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో నూతి వెంకటేశం ,మర్రి వెంకట్ రెడ్డి, నూతి తిరుమలేష్ ,మోర రామరాజు ,మూర నరేష్ ,కాటన్ గణేష్ ,యాట లింగస్వామి, యాట వేణు,తదితరులు పాల్గొన్నారు

# ముత్తిరెడ్డిగూడెంలో ప్రభుత్వ భూమిని, అనాజిపురంలో ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం డిమాండ్**

**భువనగిరి, సెప్టెంబర్ 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పొలం చేసుకుంటున్నా వారి పైన, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను ఆక్రమించుకున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో అక్రమాన్నికి గురైన ప్రభుత్వ భూమిని, అనాజిపురం గ్రామంలోని ఏటి కాలువను పరిశీలన చేసిన అనంతరం భువనగిరి మండల తహశీల్దార్ అంజిరెడ్డి కి ప్రభుత్వ భూమిని, ఏటి కాలువను పరిరక్షించాలని, అక్రమ దారుల పైన చర్యలు తీసుకోవాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమి గ్రామంలోని రైతులకు, వృత్తిదారులకు పశువుల, గొర్ల, మేకల మేతకు ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామంలోని మబ్బురాల గుట్ట దగ్గర ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న పట్టా భూమిని ఒకతను కొనుగోలు చేసి ఆ భూమితో పాటు ప్రభుత్వ భూమిని కూడా తవ్వి పొలాలను అచ్చు కడుతున్నాడని, హద్దురాలను కూడా తొలగించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రభుత్వ భూమికి హద్దురాళ్ళు నిర్ణయించి, అక్రమ దారులపై చర్య తీసుకుని ప్రభుత్వ భూమిని రక్షించాలని డిమాండ్ చేశారు. అనాజిపురం గ్రామంలో మొద్దుంపల్లి పాతకత్వ నుండి అనాజిపురం భోజకుంట మరియు నందనము చెరువులోకి నీళ్లు రావడానికి ఉన్న ఏటి కాలువను కొంతమంది ఆక్రమించుకొని కాలువని పూడ్చినారని అన్నారు. మరోవైపు నక్ష బాటలో కాలువ తూము నుండి రైతు పంట పొలాలకు నీళ్లు దగ్గర బోరు వేసి రైతులు తమ పొలాలకు పోకుండా ఇబ్బందుల పాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని తెలిపారు.






ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆ కాలువను పరిశీలన చేసి ఆక్రమ దారుల నుంచి కాల్వ భూమిని తీసుకొని కాలువను వెడల్పు చేసి కాలువ ద్వారా సాగు నీళ్లను అందించాలని, అక్రమంగా వేసిన బోరును పూడ్చాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, మండల నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, అనాజిపురం శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ముత్తిరెడ్డిగూడెం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ ,రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం నాయకులు, రైతులు కడారి కృష్ణ , ఎండి జహంగీర్, ఏదునూరి చంద్రయ్య, నీలం బిక్షపతి, గంగదారి వెంకటేష్, కొండ మహేష్, మెరుగు స్వామి, ఎలగల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డులో ఉన్న బెల్ట్ షాపులన్నీ మూసివేయాలి

- ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి
- బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే
- ఏ పార్టీ వారైనా సరే ఖచ్చితంగా బెల్ట్ షాపులన్నీ మూసి చేయాలి
- అధికారులను ఆదేశించిన ఎంపీ.. హర్షం వ్యక్తం చేసిన కాలేజీ విద్యార్థినిలు



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 4:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీలో గురువారం బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. హాజరయ్యారు. 2022 సంవత్సరం నవంబర్ మాసంలో ప్రారంభించబడినది బీఎస్సీ నర్సింగ్ కోర్స్ నాలుగు సంవత్సరాలు చదవవలసి ఉంటుందని ఒక్క బ్యాచ్ నందు 60 మంది విద్యార్థులు ఉంటారని ఈ కాలేజీ నందు 180 మంది విద్యార్థినిలు చదువుతున్నారు ఇంటర్మీడియట్ బైపిసి పాసై ఎంసెట్ క్వాలిఫై అయినా విద్యార్థినిలు బి .ఎస్సీ నర్సింగ్ కోర్స్ చదువుటకు అర్హులు .కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ వారి ద్వారా ఆన్లైన్ విధానంలో విద్యార్థినిలను ఎంపిక చేయబడతారని ప్రస్తుతం నర్సింగ్ కాలేజీ నందు 25 మంది ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ 4 నలుగురు గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఆఫీస్ స్టాఫ్ 17 గవర్నమెంట్ అధ్యాపకులు పనిచేయుచున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ రామ టాకీస్ రోడ్ లో అద్దె భవనంలో కొనసాగింది అక్కడనుండి ఇప్పుడు చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించబడిన ఐటీఐ కాలేజ్ లో నర్సింగ్ కాలేజి ని రామసహాయం రఘురాంరెడ్డి ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో కలెక్టర్ %ఢ% డిస్టిక్ మెజిస్ట్రేట్ జితేష్ వి పాటిల్ భవనాన్ని కళాశాలకు కేటాయించారు.ఎమ్మెల్యే ఎంపీ లు కలిసి భవనాన్ని ప్రారంభించారు.భవనాన్ని కేటాయించటం పట్ల ప్రిన్సిపల్ జ్యోతి అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇంకా మెరుగైన వసతుల కల్పిస్తామని అతిథులు తెలియజేశారు. బైపాస్ రోడ్డులో ఉన్న బెల్టు షాపులు అన్నిటిని వెంటనే చర్యలు చేపట్టి మూసివేయాల్సిందిగా సిఐ నీ ఆదేశించిన ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి.విద్యార్థులు ఉన్నతమైన స్థితికి ఎదగాలని వారి రక్షణ కూడా మన బాధ్యత అని పోలీస్ శాఖ వారు అనుక్షణం పెట్రోలింగ్ నిర్వహిస్తూ తరచుగా నర్సింగ్ కాలేజీని సందర్శించాలని వారు సిఐ కి తెలియజేశారు. ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ మహిళలకు రక్షణగా కాంపౌండ్ వాల్ను కూడా టెండర్లు పిలిచి వెంటనే గోడగట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఎవరు అధైర్యపడవద్దని మంచిగా చదువుకోవాలని వారు కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు డిఈ శ్రీనివాసు ఎమ్మార్వో కృష్ణ ఎంపీడీవో సుభాషిని ఎంపీ ఓ సత్యనారాయణ అగ్రికల్చర్ ఏవో రాజేశ్వరి ఏఈఓ మమత చుంచుపల్లి మండల అధ్యక్షులు వాసిరెడ్డి మురళి టీపీసీసీ నాగ సీతారాములు సిపిఐ నాయకులు మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ తదితర సిపిఐ కాంగ్రెస్ నాయకులు బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పండుగలు శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలి

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 4 క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ని వంద ఫీట్ల రోడ్డులో అంజనిపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ వారు ఏర్పాటు చేసిన వినాయకుని తొమ్మిదో రోజు పూజల సందర్భంగా అంజనిపుత్ర మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఆహ్వానం మేరకు మంచిర్యాల ఏసిపి ప్రకాష్ జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లను గురువారం హాజరైనారు. వారిని అంజనిపుత్ర సంస్థ వారు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అల్లర్లకు మత విద్వేషాలకు తావియ్యకుండా కలిసిమెలిసి శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతి యుత మార్గం లో నిర్వహించుకోవాలని తెలిపారు. ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జ నోత్సవాన్ని నిర్వహించుకోవాలనారు.అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ , మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సామాజిక సేవలో అంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు.ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు, స్థానిక సీఐ ,ఎస్సై, లు తదితరులు పాల్గొన్నారు.

## యాంగ్ లార్డ్స్ ఆఫ్ గణేష్ లడ్డును రూ. 5202 కు కైవసం చేసుకొన్న పి. శ్రీ వర్షిత్ (పండు)

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** వినాయకుని లడ్డును వేలం పాటలో దక్కించుకోనేందుకు భక్తులు పోటీలు పడ్డారు. బుధవారం రాత్రి శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో యాంగ్ లార్డ్స్ ఆఫ్ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనానికి ముందు భక్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను పంచిపెట్టారు. అనంతరం సందర్భంగా వినాయకుని లడ్డును కైవసం చేసుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఈ వేలంపాటలో శ్రీ వర్షిత్ విఘ్నేశ్వరుని లడ్డును రూ. 5202 లకు దక్కించుకొన్నారు. తదనంతరం యువకులు భక్తిశ్రద్ధలతో తీన్మార్ పాటలకు డ్యాన్సులు చేస్తూ వినాయకున్ని రాజేంద్రనగర్ లోని పత్తికుంట లో నిమజ్జనానికి సాగనంపారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఆర్ కమలేష్ కుమార్, ఎన్ శేఖర్, డి ఆంజనేయులు, పి వెంకటేష్, సిద్దం శ్రీనివాస్, పి రమాకాంత్, యువకులు జగన్నాథ్, పృథ్వీరాజ్, లోక్నాథ్, పి సాయి చరణ్, శ్రీ సాయి తేజ, పి శ్రీ వర్షిత్, వినీత్, సిద్ధార్థ్, హర్షల్, సాయి చరణ్, అఖిలేష్, ప్రభాస్, శ్రీధర్ శ్రీధర్, సంజయ్ లు పాల్గొన్నారు.



# ఘనంగా సెంట్ ఆంటోనీ పాఠశాల కరస్పండెంట్ కిరణ్ జన్మదిన వేడుకలు

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ దుర్గ నగర్ సెంట్ ఆంటోనీ పాఠశాల కరస్పండెంట్ కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.తన తల్లి ఆశయాసాధనకోసం స్కూల్ ఏర్పాటుచేసిన కిరణ్ కుమార్ కొన్ని సంవత్సరాలుగా దుర్గనగర్ కాలనిలో పాఠశాలను కొనసాగిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని పాఠశాలలకంటే అతితక్కువ ఫీజులతో సామాన్య మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్యాభోదనలు అందిస్తున్నరన్న మంచిపేరును సంపాదించుకున్నారు.అలాగే ఎవరైనా విద్యార్థుల తలిదండ్రులు ఆకరణంగా మరణిస్తే వారిపిల్లలకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు.ఇప్పటికే వేలాదిగా విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా మార్చారు. పాఠశాలలో విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో నిలిచారు.అలాగే అనేకమైన సేవకార్యక్రమాము నిర్వహిస్తూ సర్కిల్ పరిధిలోని వందల పాఠశాలలకు ఆదర్శనంగా నిలుస్తున్నారు. గురువులు దైవంతో సమానం అంటారు. కిరణ్ మంచితనాన్ని కొనియాడుతూ గురువారం అయన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు, పేరెంట్స్ కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు.పోటాపోటీగా పూల బొకేలు అందజేసిన శాలువాలతో ఘనంగా సన్మానం చేసి



పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు.కిరణ్ చేతులమీదుగా కేక్ కట్ చెహించారు.కిరణ్ సర్ జన్మదినం సందర్భంగా పాఠశాల అంత పండుగ వాతావరణం నెలకొంది. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అందరు కోరుకున్నారు.తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కిరణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టి గణపయ్యకు విప్పపువ్వు లడ్డూ నైవేద్యం ఇచ్చిన భక్తుడు

- **యంగ్ బాయ్స్ మట్టి గణపయ్యకు 10 కేజీల డ్రైఫ్రూట్స్ విప్పపువ్వు లడ్డూ సమర్పించిన భక్తుడు**
- **భద్రాచలంలో 18 ఏళ్లుగా మట్టి గణపతితో నవరాత్రోత్సవాలు కొనసాగింపు**
- **భక్తితో పాటు పర్యావరణం కాపాడటమే యంగ్ బాయ్స్ ఉద్దేశ్యం**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 04** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్ర పట్టణంలో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మట్టి గణపయ్యకు 10 కేజీల విప్పలడ్డూను సమర్పించాడు బోర పెద్దిరెడ్డి అనే భక్తుడు. అనంతరం గణపతి మహారాజుకు దూపదీపనైవేద్యాలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాద్రి రామయ్య వనవాసం చేసిన ఈ ప్రాంతంలో వైకుంఠ రాముడికి అత్యంత ప్రీతిపాత్రనైనది కూడా విప్ప ప్రసాదమే అని పర్యావరణ రహిత విగ్రంగా పేరొంది 18 అడుగుల మట్టి గణపయ్యకు వాటర్ కలర్స్ తో సుందరంగా కొలువై పూజలందుకుంటున్న గణపతి మహారాజుకు విప్పాపువ్వు డ్రైఫ్రూట్స్ లడ్డు అందించి మొక్కును తీర్చుకున్నానని భక్తుడు తెలిపాడు. బొజ్జ గణపయ్యకు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పి. శ్రీకాంత్ రెడ్డి, మల్లెల లోకేష్ కుమార్, సీరపు సాయి సంపత్ రెడ్డి, ఆకుల వెంకట్, బెల్లంకొండ పుష్పగిరిలు పాల్గొన్నారు.

**18 అడుగుల మట్టి మహా గణపయ్య...**

భద్రాచల పట్టణంలో ప్రభుత్వ ఏరియా అసుపత్రి సెంటర్ నందు గణపతి నవరాత్రి ఉత్సవాలు వినూత్నంగా జరుగుతున్నాయి. ప్రతి యేటా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టిస్తూ



గత 22 ఏళ్లుగా యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ ఉత్సవాలను నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని బొంబాయి ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 18 అడుగుల భారీ మట్టి మహా గణపయ్య విగ్రహం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆరోగ్యానికే కాదు.. భక్తికి, పవిత్రతకూ విప్పలడ్డూనే అతి ముఖ్యం... లివిప్పపూల లడ్డులి భద్రాచలం ఏజెన్సీలోని వస్త్రారంగా లభించే అటవీ ఉత్పత్తుల్లో విప్ప పువ్వు ఒకటి. గిరిజనులు సేకరించిన విప్పువ్వు ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే గాక అనేక అనారోగ్య సమస్యలను రూపుమాపే దివ్య ఔషద గున్నాలన్న 10 కేజీల విప్పువ్వు డ్రైఫ్రూట్స్ లడ్డూను తయారు చేసి గణపతి మండపంలో సమర్పించి భక్తిని చాటుకున్న బోర పెద్దిరెడ్డి అనే భక్తుడిని పట్టణ ప్రముఖులు ప్రశంశించారు.

# ఈనెల 8న కల్వకుర్తిలో ఉచిత గుండె పరీక్ష శిబిరం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ వీరెడ్డి దామోదర్ రెడ్డికు చెందిన ప్రశాంత్ నర్సింగ్ హోం లో హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో ఈనెల 8న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉచిత గుండె పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ లయన్ పసుల వెంకట్ రెడ్డి, కో చైర్మన్ లయన్ సంపత్ కుమార్ లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. లయన్ దయాగ్నొస్టిక్ సెంటర్ కల్వకుర్తి నందు(సిబిపి ఎల్ఐపిడి ప్రొఫైల్ కిడ్నీ లివర్ థైరాయిడ్ ఆర్బిసి ప్రొఫైల్ ఎల్ఐపిడి హెచ్బిఏ1సి) పరీక్షలు క్యాంపు సందర్భంగా కేవలం రూ.500 లకు చేయడం జరుగుతుందని, ఈ పరీక్షలు అవసరం ఉన్నవారు 5, 6 తేదీల్లో ఉదయం 7 గంటల వరకు పరీక్షలకు రక్త సేకరణ తీసుకోవడం జరుగుతుందని లయన్ సంపత్ కుమార్ తెలిపారు. ఉచిత గుండె వైద్య శిబిరాన్ని కల్వకుర్తి పట్టణంతో పాటు చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్యాంప్ చైర్మన్ పసుల వెంకట్ రెడ్డి, కో చైర్మన్ లయన్ సంపత్ కుమార్, లయన్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

# రూ.2.25 లక్షలు పలికిన కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయం గణేష్ లడ్డూ

- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్.
- పోటాపోటీ వేలంలో వరుసగా 3 వసారి లడ్డూ కైవసం చేసుకున్న ఇందిరాగాంధీ సొ సైటీ అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్.



**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** కాటేదాన్ శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ ఈ ఏడాది కూడా రికార్డు ధర పలికింది. గురువారం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆలయం ఆవరణలో నెలకొల్పిన గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన సమక్షంలోనే ఉత్సవ కమిటీ లడ్డూ వేలం నిర్వహించింది. ఈ వేలం పాటలో అందరికంటే అధికంగా పాడిన ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు సంకూరి జయప్రకాష్ వరుసగా మూడవ సారి లడ్డూను కైవసం చేసుకున్నాడు. జయప్రకాష్ 20 23 లో ఇక్కడి లడ్డూను .1,89,000/- సొంత చేసుకోగా, గత ఏడాది రూ.2,01,600/- రెండవ సారి దక్కించుకున్నారు. గురువారం జరిగిన వేలంలో స్థానికులు బాస శ్రీనివాస్ నేత, అర్థం లక్ష్మయ్య గుప్తా, గట్టయ్య, చాలా మంది పోటా పోటీగా పాల్గొన్నారు. అందరి కంటే అధికంగా రూ.2.25,000/- లకు సంకూరి జయప్రకాష్ వేలంలో పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానికులు అర్ధం లక్ష్మయ్యగుప్త, పులిజాల వివేకానంద గుప్తా, గట్టయ్య, బాస శ్రీనివాస్ నేత,తిరుమల వెంకటేష్ గౌడ్, ఉస్కెమూరి శ్రీనివాస్ నేత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య
- రిపోర్టర్ యోహాన్ గుండె పోటు తో హఠాన్మరణం... దుఃఖంలో పత్రికా విలేకరులు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్):** 'ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న యోహాన్ బుధవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి కూకట్ పల్లి పత్రికా వర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాదె శివ చౌదరి, కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న చింతల్‌లోని ఆయన నివాసానికి చేరుకుని ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ యోహాన్ మరణం ఉమ్మడి ప్రెస్ క్లబ్ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వార్తారచనలో యోహాన్ చూపిన నిబద్ధత, అంకితభావం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. యోహాన్ ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని సహచరులు కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. యోహాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యులు చింత నర్సింగ్ రావు, శ్యామ్ సుందర్, ఎస్. రవి కుమార్, కొటేష, ఎర్ర వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలి



టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** వినాయక నవరాత్రులు పురస్కరించుకుని ఎస్పీ నగర్ యూత్ అసోసియేషన్ అశోక్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు మూసాపేట్ లోని ఎస్పీ నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మన సంస్కృతిలో ముఖ్యమైన మొదటి పండుగ పిల్లలు, యువత, పెద్దలు అందరు ఎంతో సంతోషంతో ఆనందంగా జరుపుకునే వినాయక చవితి అని అన్నారు. ప్రథమ పూజలు అందుకునే గణనాధుడు అందరిని చల్లగా చూడాలని, విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలకు ఉన్న విఘ్నాలను తొలిగిపోయి ఏ పని ప్రారంభించిన విజయాలు పొందేలా ఆ భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, తూము వినయ్, తూము సంతోష్, ప్రకాష్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి, సంతోష్, చోట మొయిజ్, బాలయ్య, శ్రీధర చారి, అఖిల్, ఆనంద్, హేమంత్, రాజు, పూర్ణ చందర్, దేశాల్ మిత్ర మండలి సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం - ప్రజల ఆరోగ్యానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి

- చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 04(క్రైమ్ మిర్రర్):** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సౌజన్యంతో వారి తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ శిబిరం ద్వారా పేద ప్రజలకు కంటి సమస్యలపై నిపుణుల వైద్య సేవలు, అవసరమైన వారికి కళ్ల అద్దాలు, అవసరమైతే శస్త్రచికిత్సలు కూడా అందించబడతాయి. ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఒక గొప్ప అడుగు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. మునుగోడు ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యత. ఈ శిబిరం ద్వారా ఎంతోమంది కంటి వెలుగు పొందుతున్నారు. ప్రజల తరఫున శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మనఃపూర్వక కృతజ్ఞతలు." %-% దోనూరు జైపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరుచున్నాము.

# గణేష్ పూజలో పాల్గొన్న శంకర్ పల్లి కాంగ్రెస్ నాయకులు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కాశెట్టి చంద్రమోహన్ దండుమోహన్ ,

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మునిసిపల్ పరిధిలోని 13 వ వార్డు లో జై శ్రీరామ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకుడికి శంకర్ పల్లి మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్ర మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దండు మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. నాయకులు రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మండప నిర్వాహకులు సోను తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కనీసం సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు

**పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి**

**బాలానగర్, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి శ్రీశ్రీ నగర్లో రూ.20 లక్షలు, ఇందిరానగర్ లోని రూ.55 లక్షల రూపాయల వాటర్ పైప్ లైన్ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మాజీ కేటీఆర్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ నగర్, ఇందిరానగర్ లోని ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నామని.. ఒకప్పుడు ఈ ప్రాంతం విద్యుత్ ,రోడ్లు, మంచినీటి సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని కానీ నేడు 90 శాతం మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బందులేకుండా చేసామని... భవిష్యత్తులో కూడా వీరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. త్వరలోనే ఈ మంచినీటి పైప్లైన్ పనులు కూడా పూర్తిచేసి వీరికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్స్ వర్క్స్ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయి

**కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు**





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** విఘ్నేశ్వరుడిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని కూకట్ పల్లి సీఐ వెంకటసుబ్బయ్య అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన భారీ గణనాథుని కూకట్ పల్లి సిఐ వెంకటసుబ్బయ్య, ఎస్సై చంద్రశేఖర్, డిఐ వెంకటేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు వినాయకుడి దగ్గర ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులు కూచిపూడి, భరతనాట్యం చేసిన చిన్నారులకు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మెమొంటోలు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, పిల్లలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ రెడ్డి, శ్రీనివాసరావు, జి ప్రసాద్, భార్గవ్, అశ్విత్ సాయి, నందు, రోహిత్, అనిల్, రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్వేద ధర్మ సత్రం గణేషుని నిమర్జనంలో పాల్గొన్న పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్

**లడ్డు వేలం పాటలో 1,50,000 కు తన సొంతం చేసుకున్నారు**

**పూజల అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మండల పరిధిలోని పర్వేద గ్రామంలో ధర్మ సత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన బొజ్జ గణపయ్యకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ హాజరయ్యారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిత సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో సాంప్రదాయాల ప్రకారం పండుగలను జరుపుకోవడం మనందరి బాధ్యత. అని అన్నారు. అనంతరం ధర్మసత్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని



లడ్డువేలం పాటలో పాల్గొని ఒకలక్ష యాభై వేల (1,50,000/-) రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్న మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్

## పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుడి నిమజ్జనం

**లెనిన్ నగర్ కాలనీ లో లడ్డు వేలంపాట**

**రూ.41,500 లకు దక్కించుకున్న దేవ్ శ్రీనివాస్**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారావు డివిజన్ లెనిన్ నగర్ రోడ్ నెంబర్ 4 ఏ బ్లాక్ లో పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన భారీ గణపతి లడ్డు వేలం పాట గురువారం అట్టహాసంగా జరిగింది. పోటాపోటీగా జరిగిన వేలంపాటలో దేవ్ శ్రీనివాస్ చారి రూ. 41500 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నాడు. అనంతరం డప్పు వాయిద్యాలతో, హారతి ఇంటి వరకు కాలనీ ప్రజలందరూ గణపతి పప్పా మోరియా అంటూ వారి ఇంటి వరకు సాగనంపారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పవనపుత్ర అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు, యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల యాకుబ్ రెడ్డి, ముత్తోజు రాజు, తలకొండ సురేష్, కోడే బోయిన దుర్గాప్రసాద్, రాజేష్, కొండయ్య, వినుకొండ శరత్, సొంటి రెడ్డి దామోదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, కుల్ల రాజు, ఎండి బలిక్, పవనపుత్ర కమిటీ సభ్యులు కోడబోయిన హర్ష వర్ధన్, అరుణ్, శశివర్ధన్, చంద్రశేఖర్, హేమంత్, ధనుంజయ్, యశ్వంత్, భరత్, రాహుల్, సిద్ధార్థ, ఫణింద్ర, పవన్, చందు, ఆదిత్య, శివకృష్ణ, నితిన్ కృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గణేష్ ఉత్సవాలలో యుగంధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**బాలానగర్, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కళ్యాణ్ నగర్ లో శివ పార్వతి యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, జనార్ధన్, నరేందర్, స్వాతి, మమత, త్రిలోచన్, ప్రమోద్, వికాస్, కుముద్, పవన్, మురళి, రాఖీ, సింహాద్రి, స్వదీప్ మోహన్ నాయుడు, శ్రీను, సాయి, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జిల్లా బెస్ట్ టీచర్ గా సుధారాణి

**వివరాలు వెల్లడించిన మేడ్చల్ జిల్లా డీఈవో**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 04 (క్రైమ్ మిర్రర్) :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధా రాణి ఎంపికయ్యారు. మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని విజయ కుమారి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లోని ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీలోని న్యూ వివేకానంద నగర్ లో గల విజ్ఞానసుధ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుధారాణి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 2003 వ సంవత్సరంలో పాఠశాలను స్థాపించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 23 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.

# నకిలీ మందులు విక్రయిస్తున్న మెడికల్ షాప్ సీజ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ న్యూ గాయత్రి నగర్ చౌరస్తాలో నకిలీ మందులు విక్రయిస్తున్న బాలాజీ మెడికల్ షాప్ పై డిఎంహెచ్ఓ అధికారులు రైడ్ చేసి మెడికల్ షాప్ ను సీజ్ చేయడం జరిగింది. నకిలీ వైద్యులు నకిలీ మందులతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు బాధితులు కోరడమైనది.

